RNI NO:APTEL /2023/90201

POST REGD NO :NSV/15/2026-28

రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కోనసాగుటకు

గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు

నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు

మండలాల వారిగా విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 357 | 17 మంగళవారం నవంబర్ 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

విలువల కోసం రాజీలేని పోరాటం చేసిన

మహనీయుడు రామోజీరావు: అమిత్‌షా

- వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రతిభావంతులకు రామోజీరావు ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం
- ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజాస్వామ్య నాలుగో స్తంభాన్ని కాపాడారని ప్రశంస
- మోదీ ప్రమాణ స్వీకార సమయంలో రామోజీరావుతో జరిగిన తొలి పరిచయం గుర్తుచేసుకున్న వైనం
- సమస్యల పరిష్కారంలో ఆయనకున్న దార్శనికత అద్భుతమన్న అమిత్ షా



విజయవాడ, రాజధాని వాయిస్ దివంగత రామోజీరావును కలిసిన ప్రతి సందర్భంలోనూ తాను ఆశ్చర్యపోయేవాడినని, దేశంలోని సమస్యలకు పరిష్కారం, ఆ పరిష్కారంలో స్పష్టత, స్థిరత్వం ఉండేలా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాఅన్నారు. విజయవాడలో నిర్వహించిన రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు.

ప్రతిసారీ ఆశ్చర్యపరిచేవారు..

"రామోజీరావు 90వ జయంతి సందర్భంగా అద్భుతమైన ప్రతిభా పాటవాలను కలిగిన వారికి సన్మానం చేసే కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. రామోజీరావుగారు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారు స్థాపించిన సంస్థల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమైనవి. రామోజీరావుగారితో నాకు అనుకోకుండా పరిచయమైంది. నరేంద్రమోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్తుండగా ట్రాఫిక్ కారణంగా మధ్యలోనే ఆగిపోయాను. ఆ సమయంలో రామోజీరావుగారు తన కారులో ఆ ప్రమాణ స్వీకారోత్సవానికి తీసుకెళ్లారు. ఆయన్ను వివిధ సందర్భాల్లో నాలుగుసార్లు కలిశాను. కలిసిన ప్రతిసారీ ఆశ్చర్యపోయేవాడిని. ప్రపంచంలో ప్రతి విషయంపైనా ఆయనకు అద్భుతమైన అవగాహన ఉంది. సమస్యలకు పరిష్కారమే కాదు, అందులోనూ స్పష్టత, స్థిరత్వం ఉండేది. తాను నమ్మిన వాటిపై స్థిరంగా నిలబడేవారు"

ఆయనలో ఒక సలహాదారు కనిపించారు..

"ఒకసారి ఉత్తర్‌ప్రదేశ్‌కు సంబంధించిన చర్చ వచ్చింది. నేను యూపీలో ప్రతి మారుమూల ప్రాంతానికి తిరిగాను. అయితే, ఒక హిందీరాని వ్యక్తి, యూపీకి సంబంధించి వ్యవహారాలపై సమగ్రంగా మాట్లాడటం నాకు ఆశ్చర్యమనిపించింది. యూపీలో ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు జరగబోతున్నాయో సులువుగా చెప్పేసేవారు. ఆర్టికల్ 370 రద్దు, ఈశాన్య రాష్ట్రాల్లో విభజన వాదం.. దాని మూలకారణం ఇలా ఎన్నో విషయాలు ఆయన చేతి వేళ్లపై ఉండేవి. అప్పుడు నాకొకటి అనిపించింది. దేశంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారాన్ని కనిపెట్టడానికి ఒక అడ్వైజర్ ఉండాలనుకుంటే, అది రామోజీరావు రూపంలో చూడొచ్చని మిగతా 2లో..

రొయ్య రైతుల పేరుతో జగన్‌ది కపట ప్రేమ.. సాక్షిది విషప్రచారం!

అమరావతి, రాజధాని వాయిస్ నవంబర్ 16: రొయ్య రైతులపై కపట ప్రేమ ఒలకబోస్తూ గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్, సాక్షి పత్రిక కలిసి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారానికి తెరలేపారని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. రైతుల కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ, ప్రభుత్వం చేపడుతున్న చర్యలను దాచిపెట్టి తప్పుడు కథనాలు ప్రచురించడం సిగ్గుచేటన్నారు. ఆర్నాబ్, మురసు తుఫానులతో 1,071 మంది ఆక్వా రైతులకు చెందిన 1,720.90 హెక్టార్లలో నష్టాన్ని గుర్తించి, ఎన్డీఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం రూ.3.96 కోట్ల నష్టం అంచనా వేసి కేంద్రానికి పరిహార ప్రతిపాదనలు పంపామని తెలిపారు. తుఫానులకు ముందే రైతులను అప్రమత్తం చేసి నష్టనివారణ చర్యలు చేపట్టామని, ఇన్ని చర్యలు తీసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సాక్షి ఎలా రాస్తుందని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో 100 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.200 నుంచి రూ.210 పరిధిలో ఉండగా, ఈ ఏడాది సెప్టెంబర్‌లో రూ.280కి చేరిన విషయం జగన్‌కు, సాక్షికి కనిపించలేదా అని మంత్రి నిలదీశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా, ఎగుమతుల పరిస్థితులతో ధరల్లో హెచ్చుతగ్గులు వస్తాయని, ప్రపంచ మార్కెట్ పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. రైతులకు మెరుగైన ధరలు అందించేందుకు ఫార్మ్‌గేట్ ప్రైస్ మానిటరింగ్ కమిటీ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నామని, మేత ధరలపై ప్రతి 45 రోజులకు రైతు సంఘాలు, కంపెనీలతో సమీక్షిస్తున్నామని తెలిపారు.

విజయ డైరీ చైర్మన్, నలుగురు డైరెక్టర్ల ఎన్నికను రద్దు చేసిన ఏపీ హైకోర్టు

అమరావతి, రాజధాని వాయిస్ :ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విజయ డైరీ ఎన్నికలకు సంబంధించి కీలకమైన తీర్పును వెలువరించింది. విజయ డైరీ ఛైర్మన్ డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావుతో పాటు మరో నలుగురు డైరెక్టర్ల ఎన్నిక చెల్లదంటూ న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు వారి ఎన్నికను రద్దు చేస్తూ నేడు (నవంబరు 16) తుది ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో పాలకవర్గంలోని ఐదుగురు కీలక సభ్యుల పదవులు రద్దయ్యాయి. వీరిలో గన్నవరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఛైర్మన్ దాసరి వెంకట బాలవర్ధనరావుతో పాటు, ఘంటసాల డైరెక్టర్ సాయి, గన్నవరం డైరెక్టర్ పాలడుగు నాని, నందిగామ డైరెక్టర్ నాగేశ్వరరావు, మైలవరం డైరెక్టర్ శైలజ ఉన్నారు. విజయ డైరీ ఎన్నికల ప్రక్రియపై గతంలో హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల్లో వీరిపై పోటీ చేసిన ప్రత్యర్థి అభ్యర్థులను నిబంధనలకు విరుద్ధంగా డిఫాల్టర్లుగా ప్రకటించారన్నది ప్రధాన వివాదంగా మారింది. పోటీదారుల అర్హతలు, ఎన్నికల నిర్వహణలో పాటించిన నిబంధనల చట్టబద్ధతను సవాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మిగతా 2లో..

వైసీపీ అవినీతిపై వెబ్‌సిరీస్ తీస్తే అంతం ఉండదు: మంత్రి కొల్లు రవీంద్ర

- వైసీపీ పాలనలో అక్రమాలు జరిగాయని ఆరోపణ
- పీఏల ఆస్తులపై మంత్రి తీవ్ర ప్రశ్నలు
- విదేశీ వ్యాపారాల్లోకి ప్రజాధనం మళ్లించారని విమర్శ
- నాసిరకం మద్యం వల్ల వేలాది కుటుంబాలకు నష్టం జరిగిందని ఆరోపణ



2

ఇన్‌స్టాగ్రామ్ పరిచయంతో ఇంట్లోకి ప్రవేశం..

విలువైన నగలతో మహిళ పరారీ

- విశాఖ అక్కయ్యపాలెంలో చోరీ ఘటన
- అనారోగ్యంతో ఉన్నానంటూ ఇంట్లోనే రోజుల తరబడి బస
- నమ్మకం పెంచుకుని బీరువాలోని ఆభరణాలపై కన్ను
- 11.3 గ్రాముల వజ్రాల నెక్లెస్‌తో పాటు బంగారు నగలు మాయం

2

బంగాళాఖాతంలో వరుస తుపానులు..

నవంబర్ 20న తీరం దాటే అవకాశం

- ఎల్‌నినో ప్రభావంతో సముద్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- స్వల్ప వ్యవధిలోనే మూడు తుపానులు ఏర్పడే పరిస్థితి
- నెల్లూరు--తుని మధ్య తీరం దాటవచ్చని అంచనా
- తీర ప్రాంతాలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచన


2

తుఫాను ముప్పు పై

అప్రమత్తంగా ఉండాలి



- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వాతావరణ పరిస్థితులపై సమీక్ష
- వాయుగుండంగా.. ఆ తర్వాత తుఫానుగా బలపడే అవకాశం
- ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన
- ఏడు జిల్లాలకు ప్రభావం ఉండొచ్చని అధికారుల అంచనా



2

సమాజానికి చేసే మేలే అసలైన విజయం: పవన్ కల్యాణ్



విజయవాడ, రాజధాని వాయిస్ వ్యక్తిగతంగా సాధించిన విజయాల కంటే, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే అసలైన విజయమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026' ప్రదానోత్సవంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు, రామోజీ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ నిస్వార్థంగా సమాజ సేవ చేస్తూ ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వ్యక్తులను గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన రామోజీరావు తన పట్టుదల, కృషితో ఈనాడు, ఈటీవీ, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి సంస్థలను నిర్మించారని గుర్తుచేశారు. తెలుగు పత్రికారంగానికి, భాషా వికాసానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సారా వ్యతిరేక ఉద్యమం, సమాచార హక్కు, పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ వంటి ప్రజా చైతన్య కార్యక్రమాల్లో రామోజీరావు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత తనను ప్రభావితం చేసిందన్నారు.

రామోజీరావు జయంతి ఇకపై రాష్ట్ర పండుగ

ప్రతి ఏటా అధికారికంగా నిర్వహిస్తాం.. సీఎం చంద్రబాబు ప్రకటన

రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న అమిత్ షా, పవన్ కల్యాణ్



విజయవాడ, రాజధాని వాయిస్ పద్మవిభూషణ్ స్వర్గీయ రామోజీరావు జయంతిని ఇకపై ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తెలుగు జాతికి, రాష్ట్రానికి ఆయన అందించిన విశేష సేవలను చిరస్మరణీయం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రామోజీరావు 90వ జయంతి సందర్భంగా విజయవాడలోని బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన 'రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026' ప్రదానోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకాగా, గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. జర్నలిజం, కళలు-సంస్కృతి, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, యువత, విద్య-వైద్య రంగాల్లో విశేష సేవలందించిన తొమ్మిది మంది ప్రముఖులకు ఈ సందర్భంగా అవార్డులు ప్రదానం చేశారు. చంద్రబాబు మాట్లాడుతూ 1980 నుంచి రామోజీరావుతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. ప్రజలకు మంచి చేస్తే ప్రభుత్వానికి అండగా ఉంటానని, తప్పు చేస్తే నిర్భయంగా విమర్శిస్తానని చెప్పిన నిబద్ధత కలిగిన వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. ఈనాడు పత్రిక విశ్వసనీయతను దేశవ్యాప్తంగా చాటారని, జర్నలిస్టులకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి 'అమరావతి' అనే పేరును చారిత్రక, శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా సూచించింది రామోజీరావేనని తెలిపారు. రాజధాని నిర్మాణానికి రూ.10 కోట్లు, కరోనా సమయంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెరో రూ.10 కోట్లు విరాళంగా అందించారని గుర్తుచేశారు. విలువలు, సిద్ధాంతాల కోసం జీవితాంతం రాజీలేని పోరాటం చేసిన రామోజీరావు తెలుగు జాతికి గర్వకారణమని, ఆయన జీవితం యువతకు ఆదర్శమని చంద్రబాబు పేర్కొన్నారు.

వైసీపీ అవినీతిపై వెబ్‌సిరీస్ తీస్తే అంతం ఉండదు: మంత్రి కొల్లు రవీంద్ర

మంగళగిరి,రాజధాని వాయిస్ : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై వెబ్‌సిరీస్ రూపొందిస్తే దానికి అంతం ఉండదని, అంతులేని కథలా సాగుతూనే ఉంటుందని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. నాటి ప్రభుత్వంలో జరిగిన అవినీతి వ్యవహారాలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడతాయని విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆయనకు సన్నిహితంగా ఉన్న పలువురి ఆర్థిక వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ఆరోపించారు.గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని సూట్‌కేస్ కంపెనీల ద్వారా వ్యవస్థలను ప్రభావితం చేశారని, అదే తరహాలో గత ఐదేళ్లలో తాడేపల్లి కేంద్రంగా భారీ అవినీతి వ్యవస్థను నడిపించారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. పలువురు ఐఏఎస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలను అవినీతి వ్యవహారాల్లోకి లాగిన చరిత్ర వైసీపీ పాలనలో కనిపించిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కార్యాలయంలో నెలకు రూ.2 లక్షల జీతం తీసుకునే ఉద్యోగుల భార్యలు, కుటుంబ సభ్యులు, అనుయాయుల పేర్లపై వందల కోట్ల రూపాయల ఆస్తులు, కంపెనీలు ఎలా ఏర్పడ్డాయని ప్రశ్నించారు. సాధారణంగా జీవనం సాగించే వ్యక్తుల పేరిట ఇంత భారీ ఆస్తులు ఎలా వచ్చాయో ప్రజలు ఆలోచించాలని అన్నారు.కార్యాలయంలో కింది స్థాయిలో పనిచేసే వ్యక్తులే వేల కోట్ల రూపాయలు సంపాదిస్తే, వారందరికీ నాయకత్వం వహించిన జగన్ ఎంత మొత్తంలో ప్రజాధనాన్ని దోచుకున్నారో ఆలోచించాలని మంత్రి వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లలో మద్యం, ఇసుక, మైనింగ్ వ్యాపారాలతో పాటు పేదల భూముల ఆక్రమణల ద్వారా భారీగా అక్రమ సంపాదనకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలో కొల్లగొట్టిన ప్రజాధనాన్ని దక్షిణాఫ్రికాలోని మద్యం, మైనింగ్ వ్యాపారాల్లో పెట్టుబడులుగా మళ్లించారని పేర్కొన్నారు. ఫిలిప్పీన్స్, థాయిలాండ్, మలేషియా వంటి దేశాలకు కూడా నిధులు తరలించారని ఆరోపించారు.విదేశాలకు తరలించిన నిధులను తిరిగి దేశంలోకి తీసుకొచ్చేందుకు సాఫ్ట్‌వేర్ కంపెనీలు, సూట్‌కేస్ కంపెనీలను ఏర్పాటు చేశారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. కుటుంబ సభ్యుల ఖాతాల ద్వారా నిధులను తీసుకొచ్చి షోరూమ్‌లు, భూములు కొనుగోలు చేసినట్లు విమర్శించారు. ఈ వ్యవహారాలకు సంబంధించి విదేశీ ప్రభుత్వాలు కూడా దాడులు నిర్వహించాయని మీడియా సమావేశంలో ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల నుంచి వివరణలు, అధికారిక దర్యాప్తు వివరాలు వెలువడాల్సి ఉంది.గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన జే బ్రాండ్స్ మద్యం నాణ్యతపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. నాసిరకం మద్యం కారణంగా కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు, మెదడులో రక్తనాళాలు దెబ్బతినే



సమస్యలు తలెత్తి అనేకమంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. దాదాపు 30 వేల మందికి పైగా మహిళలు చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి వితంతువులుగా మారారని పేర్కొన్నారు. ఆస్తిలో వాటా అడిగినందుకు సొంత తల్లిని, చెల్లిని ఇంటి నుంచి బయటకు పంపిన చరిత్ర కూడా ఆ కుటుంబానికి ఉందంటూ జగన్‌పై విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్లలో జరిగిన దోపిడీలు, దాడులను ప్రజలు ఇంకా మర్చిపోలేదని కొల్లు రవీంద్ర అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా నష్టం జరుగుతుందనే భయంతోనే ప్రస్తుత ప్రభుత్వంపై వైసీపీ నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల వ్యవహారాలు త్వరలోనే పూర్తిస్థాయిలో బయటపడతాయని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని మంత్రి హెచ్చరించారు. వైసీపీ పాలనలో అవినీతి జరిగిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి.

ఇంద్రకీలాద్రిపై హోంమంత్రి అనిత ప్రత్యేక పూజలు

- సహచర మంత్రులు సంధ్యారాణి, సవితమ్మతో కలిసి దర్శనం
- శ్రీ కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు
- రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థన
- భక్తిభావంతో సాగిన మంత్రుల ఇంద్రకీలాద్రి పర్యటన



విజయవాడ, రాజధాని వాయిస్ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మను రాష్ట్ర హోంమంత్రి అనిత దర్శించుకున్నారు. సహచర మంత్రులు సంధ్యారాణి, సవితమ్మతో కలిసి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని అనిత పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రికి ఎప్పుడు వచ్చినా అదే భక్తిభావం, దైవిక ప్రశాంతత అనుభూతి కలుగుతుందని తెలిపారు.అమ్మవారి సన్నిధిలో గడిపిన సమయం ఎంతో ఆత్మీయతను, ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించిందని హోంమంత్రి పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో కనకదుర్గమ్మకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తిభావంతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సహచర మంత్రులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీ కనకదుర్గమ్మ కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు అనిత వెల్లడించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనం ప్రతి సందర్భంలోనూ ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుందని ఆమె వివరించారు.

ఇన్‌స్టాగ్రామ్ పరిచయంతో ఇంట్లోకి ప్రవేశం.. విలువైన నగలతో మహిళ పరారీ

విశాఖపట్నం, నవంబర్ 16 : సామాజిక మాధ్యమాల్లో పరిచయాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. విశాఖపట్నంలోని అక్కయ్యపాలెంలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన ఓ మహిళ ఇంట్లోకి ప్రవేశించి, నమ్మకం పెంచుకున్న అనంతరం విలువైన ఆభరణాలతో పరారైనట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ చోరీ ఘటన చోటుచేసుకుంది.వివరాల ప్రకారం.. బాధితురాలు మానేపల్లి నీరజకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ మహిళ పరిచయమైంది. కొంతకాలం ఇద్దరి మధ్య పరిచయం కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తనకు అనారోగ్యంగా ఉందని చెప్పిన ఆ మహిళ, నీరజ ఇంట్లో ఆశ్రయం పొందినట్లు సమాచారం. అలా ఇంట్లోనే కొన్ని రోజులపాటు ఉంటూ కుటుంబ సభ్యులతో నమ్మకంగా మెలిగినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉంటున్న సమయంలో బీరువాలో భద్రపరిచిన బంగారు, వజ్రాల ఆభరణాలపై ఆ మహిళ కన్నేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ అవకాశం కోసం ఎదురుచూసినట్లు బాధితురాలు అనుమానిస్తోంది. అనంతరం విలువైన నగలను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.చోరీకి గురైన ఆభరణాల్లో 11.3 గ్రాముల వజ్రాల నెక్లెస్‌తో పాటు ఇతర వజ్రాభరణాలు, బంగారు నగలు ఉన్నట్లు బాధితురాలు తెలిపింది. ఇంట్లో ఆశ్రయం కల్పించి నమ్మకంగా చూసుకున్న వ్యక్తే నగలు తీసుకెళ్లినట్లు గుర్తించడంతో నీరజ పోలీసులను ఆశ్రయించారు. చోరీకి గురైన ఆభరణాల విలువ ఎంత అనే వివరాలు వెల్లడికావాల్సి ఉంది.మానేపల్లి నీరజ ఇచ్చిన



ఫిర్యాదుతో నాలుగో పట్టణ పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించి, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన మహిళ ఆచూకీ తెలుసుకునే దిశగా దర్యాప్తు చేపట్టారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఇంటి సమాచారం ఇవ్వడం, తగిన ధ్రువీకరణ లేకుండా ఇంట్లో ఆశ్రయం కల్పించడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన హెచ్చరిస్తోంది.

తుఫాను ముప్పుపై అప్రమత్తంగా ఉండాలి

అమరావతి, రాజధాని వాయిస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా బలపడే సూచనలు ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అప్రమత్తం చేశారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి వాతావరణ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అల్పపీడనం క్రమంగా వాయుగుండంగా, ఆ తర్వాత తుఫానుగా మారే అవకాశాలున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. అల్పపీడనం తీవ్రత, దాని కదలికలు, తీరప్రాంతాలపై చూపే ప్రభావాన్ని నిరంతరం పర్యవేక్షించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ నుంచి వచ్చే తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేయాలని సూచించారు. తుఫాను ప్రభావం ప్రారంభమైన తర్వాత హడావుడి పడకుండా ముందుగానే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తుఫాను ప్రభావం ఏయే ప్రాంతాలపై ఎంతమేర ఉండవచ్చనే అంశాన్ని వివరించారు. కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాలపై కూడా ప్రభావం ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ముందస్తు సమాచారాన్ని అందించాలని సీఎం సూచించారు. గతంలో ఆర్నబ్ తుఫాను తరహాలోనే ప్రస్తుత తుఫాను ప్రభావం కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేసినట్లు సమావేశంలో వివరించారు. ఈ నేపథ్యంలో తీరప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయక ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర బృందం చేసిన సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



జిల్లాల వారీగా అధికారులకు బాధ్యతలు అప్పగించి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. వాతావరణ మార్పులపై నిరంతర నిఘా ఉంచుతూ ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు.తుఫాను ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా రహదారులు, విద్యుత్ సరఫరా, తాగునీరు వంటి సేవలకు అంతరాయం కలగకుండా సంబంధిత శాఖలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు వెంటనే చేపట్టేలా యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని ఆదేశించారు. అల్పపీడనం కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

విలువల కోసం రాజీలేని పోరాటం చేసిన
మహనీయుడు రామోజీరావు: అమిత్‌షా



అనిపించింది. వారి గురించి అనేక విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేశా. కిషన్‌రెడ్డి ద్వారా కొత్త విషయాలు తెలుసుకునే కొద్దీ వారిపై, వారి వ్యక్తిత్వంపై గౌరవం పెరిగింది"

రాజీలేని పోరాటం చేశారు..

"90 సంవత్సరాలు వెనక్కి తిరిగి చూస్తే చాలా సామాన్యంగా అనిపించవచ్చు. కానీ, ఆయన పడిన కష్టం, దేశసమగ్రాభివృద్ధికి ఆయన భాగస్వామ్యం అందరం గుర్తించాలి. కృష్ణా జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించిన ఆయనకు వారసత్వంగా ఆస్తులు, అవకాశాలు లేవు. పాత్రికేయ రంగంలో డిగ్రీ కూడా లేదు. కానీ, ఆయన కళ్లలో దార్శనికత, కష్టపడి పనిచేయాలనే తపన కనిపించాయి. దీక్ష, కఠోర పరిశ్రమతో ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ప్రతి ఉదయం తెలుగు ప్రజలకు సత్యం పరిచయం చేయాలన్న ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఆయన్ను రామ్‌నాథ్ గోయెంకా లాంటి వారితోనే పోల్చగలం. పత్రికా రంగంలో ఆయన ఎన్నో ప్రయోగాలు చేశారు. 24 గంటల పాటు ఒక ప్రాంతీయ భాషా వార్తా ఛానల్ ప్రారంభించారు. దేశంలోని ఇతర ప్రాంతీయ భాషల వార్తా ఛానళ్లు ప్రారంభించి గౌరవాన్ని పెంచారు. అనేక సంఘర్షణల మధ్య ఈ పోరాటాన్ని వారు కొనసాగించారు. ఆర్థిక, మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటూ పాత్రికేయ రంగంలో రాజీలేని పోరాటం చేశారు. ముఖ్యంగా విలువల కోసం రాజీలేని పోరాటం చేసిన వారు మహనీయులు అవుతారు. అటువంటి మహనీయుడు రామోజీరావు"

ఇది అత్యంత గౌరవమైన కార్యక్రమం..

"పద్మ విభూషణ్‌గా ఆయన్ను గౌరవించినప్పుడు తెలుగు గౌరవానికి, పాత్రికేయ రంగానికి లభించిన గౌరవం అని గుజరాత్‌లోని ఓ పత్రిక రాసింది. ఆయన ప్రారంభించింది కేవలం పత్రిక మాత్రమే కాదు. విలువలతో కూడిన సంస్థగా నిలిపి అది నిరంతరం కొనసాగేలా చేశారు. సినిమా రంగంలోనూ విశేషసేవలందించారు. డబ్బులు, కథ, కళాకారులు ఉంటే రామోజీ ఫిల్మ్‌సిటీలో సినిమా నిర్మించేయవచ్చని ఓ గుజరాతీ నిర్మాత నాతో చెప్పారు. నేడు 9 రంగాల్లో విశిష్టమైన సేవలు అందించిన వ్యక్తులకు రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు అందించటం అత్యంత గౌరవమైన కార్యక్రమం. అవార్డీలందరికీ అభినందనలు. రామోజీరావు పేరు ఉన్న ఈ అవార్డులు అందటం వారి జీవితంలో ఓ మరపురాని విలువైన అంశంగా మారుతుంది" అని అమిత్ షా అన్నారు.

బంగాళాఖాతంలో వరుస తుపానులు.. నవంబర్ 20న తీరం దాటే అవకాశం

అమరావతి, రాజధాని వాయిస్ : బంగాళాఖాతంలో వరుస తుపానులు ఆంధ్రప్రదేశ్ తీరాన్ని కలవరపెడుతున్నాయి. అక్టోబర్ చివరి నుంచి నవంబర్ మధ్య వరకు ఇప్పటికే రెండు తుపానులు రాష్ట్ర తీరాన్ని తాకగా, తాజాగా మరో వాయుగుండం బలపడుతోంది. దీనికి ఇరాన్ సూచించిన 'అక్వాన్' అనే పేరును ఖరారు చేశారు. నవంబర్ 16 సాయంత్రానికి తుపానుగా, 17వ తేదీ సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అనంతరం మరింత బలపడి నవంబర్ 20న నెల్లూరు--తుని మధ్య అతి తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది.తుపాను తీరం దాటే సమయంలో గంటకు 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, గరిష్ఠంగా 145 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తుపాను ప్రభావంతో తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సముద్రం అలజడిగా మారే పరిస్థితులు ఉండటంతో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలు కూడా వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. ఇటీవల అక్టోబర్ 28న 'అర్ణబ్' తీవ్ర తుపాను గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 150 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలుల మధ్య నరసాపురం సమీపంలో తీరం దాటింది. ఆ తర్వాత నవంబర్ 3న 'మురసు' తీవ్ర తుపాను గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఒంగోలు సమీపంలో తీరాన్ని తాకింది. ఈ రెండు తుపానుల ప్రభావం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోక ముందే మరో తుపాను ముప్పు ఎదురవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవడం, ఈశాన్య రుతుపవనాలు చురుగ్గా మారడం వంటి పరిస్థితులు తుపానుల తీవ్రత పెరగడానికి దోహదపడుతున్నాయని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్‌నినో ప్రభావం కూడా వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతోందని అంచనా వేస్తున్నారు. ఎల్‌నినో సంవత్సరాల్లో రుతుపవనాల అనంతర కాలంలో బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడే తీరు మారుతుందని, వీటి ప్రభావం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీర ప్రాంతాలపై పడే అవకాశం ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు.గతంలోనూ ఆంధ్రప్రదేశ్ తీరానికి స్వల్ప వ్యవధిలో వరుస తుపానులు వచ్చిన సందర్భాలున్నాయి. 1976 నవంబర్‌లో, 1987 అక్టోబర్ మధ్య నుంచి నవంబర్ మధ్య వరకు మూడు తుపానులు రాష్ట్రాన్ని ప్రభావితం చేశాయి. ఆ రెండు సంవత్సరాల్లోనూ ఎల్‌నినో ప్రభావం బలంగా ఉన్నట్లు వాతావరణ చరిత్ర చెబుతోంది. అక్టోబర్, నవంబర్ నెలలు బంగాళాఖాతంలో తుపానుల ఏర్పాటుకు అనుకూలమైన కాలం కావడంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అధికారిక హెచ్చరికలను అనుసరించాలని స్పష్టం చేస్తున్నారు.

శ్రీకాకుళం మేయర్ అభ్యర్థిగా గుండ లక్ష్మీదేవి నామినేషన్

వైఎస్సార్‌సీపీ తరఫున నామినేషన్ దాఖలు
అభ్యర్థికి మద్దతుగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
పోలింగ్ కేంద్రం వరకు భారీగా ర్యాలీ
నవంబర్ 26న జరగనున్న మున్సిపల్ ఎన్నికలు



శ్రీకాకుళం, రాజధాని వాయిస్ : శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా గుండ లక్ష్మీదేవి నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు ఆమె ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆమెకు మద్దతు తెలిపారు. గుండ లక్ష్మీదేవి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. అభ్యర్థికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రం వరకు చేరుకున్నారు. నామినేషన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణుల పాల్గొనడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. గుండ లక్ష్మీదేవిని మేయర్ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో ఆమె నామినేషన్ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించాయి. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆమె నామినేషన్ దాఖలు చేశారు.నవంబర్ 26, 2026న శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. అభ్యర్థులు ప్రజలను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. గుండ లక్ష్మీదేవికి మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజలను కోరుతున్నాయి. ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఓటర్లు ఇచ్చే తీర్పుతో శ్రీకాకుళం మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందో తేలనుంది.

విజయ డైరీ చైర్మన్, నలుగురు డైరెక్టర్ల ఎన్నికను రద్దు చేసిన ఏపీ హైకోర్టు

ఈ పిటిషన్లపై సమగ్ర విచారణ జరిపిన హైకోర్టు, ఐదుగురు సభ్యుల ఎన్నిక చెల్లదని తేల్చిచెప్పింది.ఈ తీర్పు విజయ డైరీ పాలనా వ్యవహారాల్లో పెద్ద సంచలనంగా మారింది. తదుపరి కార్యాచరణను నిర్ణయించేందుకు పాలకవర్గం త్వరలోనే అత్యవసర బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ పరిణామం దాసరి బాలవర్ధనరావు నాయకత్వానికి తీవ్ర ఎదురుదెబ్బగా మారింది. విజయ డైరీకి తదుపరి ఛైర్మన్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారు, రద్దయిన స్థానాలకు మళ్లీ తాజాగా ఎన్నికలు నిర్వహిస్తారా లేక పూర్తిస్థాయి పాలకవర్గం ఏర్పాటయ్యే వరకు తాత్కాలిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారా అన్న అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

పుర, పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్ సాయికాంత్ వర్మ ఆదేశాలు

గుంటూరు, రాజధాని వాయిస్ నవంబర్ 16 : పురపాలక, గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు.మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థ, పొన్నూరు పురపాలక ఎన్నికల సిబ్బంది కోసం ఈ నెల 21, 22 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ రెండో దశ ఎన్నికల సిబ్బందికి ఈ నెల 25, 26 తేదీల్లో, మూడో దశ సిబ్బందికి 28, 29 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరోక్ష ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు వీడియోగ్రఫీ, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థ (ఎంటీఎంసీ), పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో మొత్తం 606 మంది ఎన్నికల సిబ్బందికి శిక్షణ అందించామని, 740 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి, ఆర్డీవోలు కె. శ్రీనివాసరావు, కె. శ్రీరమణి, జడ్పీ సీఈవో వి. జ్యోతిబసు, డీపీఓ బి.వి. నాగసాయి కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



సెన్సస్--2027 ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు ఫీల్డ్ ట్రైనర్లకు సమగ్ర శిక్షణ

జనాభా గణనలో ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర కీలకం -- జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

గుంటూరు, రాజధాని వాయిస్ :
దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనాభా గణన--2027ను అత్యంత ఖచ్చితత్వంతో, సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఫీల్డ్ ట్రైనర్లు పూర్తి అవగాహనతో శిక్షణ పొందాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సూచించారు. జనాభా గణనలో సేకరించే సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు ఎంతో కీలకమని, ఈ నేపథ్యంలో ప్రతి అంశాన్ని కచ్చితత్వంతో నమోదు చేసేలా సిబ్బంది సిద్ధం కావాలని ఆయన పేర్కొన్నారు.గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన సెన్సస్--2027 ఫీల్డ్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఫీల్డ్ ట్రైనర్లతో మాట్లాడి, శిక్షణలో అందిస్తున్న అంశాలు, జనాభా గణన విధానాలు, మార్గదర్శకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణనను విజయవంతంగా నిర్వహించడంలో ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. శిక్షణలో వివరించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని, గణన ప్రక్రియలో అనుసరించాల్సిన నిబంధనలు, మార్గదర్శకాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని, తద్వారా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బందికి సరైన మార్గనిర్దేశం చేయగలుగుతారని తెలిపారు.జనాభా గణన సమయంలో సమాచారం సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వివరాన్ని నిర్దేశించిన విధానంలో నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ ట్రైనర్లు శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో పనిచేసే గణన సిబ్బందికి సమర్థవంతంగా అందించాలని పేర్కొన్నారు. జనాభా గణన ప్రక్రియలో సమన్వయం, బాధ్యతాయుతమైన విధుల నిర్వహణ, ఖచ్చితమైన సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ శిక్షణ అధికారి ప్రసన్న కుమార్, జిల్లా సెన్సస్ కోఆర్డినేటర్లు ఆదిలక్ష్మి, రమణలు ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించారు. జనాభా గణన నిర్వహణ విధానాలు, అనుసరించాల్సిన మార్గదర్శకాలు, సమాచార సేకరణ ప్రక్రియ, విధుల నిర్వహణలో పాటించాల్సిన అంశాలను వివరించారు. శిక్షణలో భాగంగా గణన ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొన్నారు.



మహిళల క్యాన్సర్లపై అవగాహన అవసరం

ముందస్తు స్క్రీనింగ్‌తో క్యాన్సర్‌ను గుర్తించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి -- జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ

గుంటూరు, రాజధాని వాయిస్: మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముందస్తు వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన చికిత్స పొందవచ్చని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయిం చుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల ముప్పును తగ్గించుకో వచ్చని సూచించారు.గుంటూరులోని ఏపీఎన్‌జీఓ హోంలో నిర్వహించిన సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి, వైద్య సిబ్బందితో పరీక్షల విధానం, అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ మహిళల్లో కనిపించే క్యాన్సర్ వ్యాధులపై కుటుంబ సభ్యుల తో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించే వరకు వేచి చూడకుండా ముందస్తుగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సకాలంలో వ్యాధిని గుర్తించడం ద్వారా తగిన చికిత్స అందించి ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా అనేక వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని కలెక్టర్ పేర్కొ న్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం, ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ చూపడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సిన్ అందిస్తోందని తెలిపారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని సూచించారు. మహిళలు, బాలికలకు క్యాన్సర్ నివారణ, ముందస్తు పరీక్షలు, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించా రు.మహిళలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, అవసరమైన పరీక్షలు చేయించుకో వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇటువంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంతో పాటు వ్యాధులపై అవగాహన పెంపొందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



షేక్ నూరి ఫాతిమాను మర్యాదపూర్వకంగా కలిసిన 16వ డివిజన్ కార్పొరేటర్

మొహమ్మద్ నూర్జహాన్ ఆబిద్‌కు అభినందనలు తెలిపిన పార్టీ నేతలు

గుంటూరు, రాజధాని వాయిస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు నగర, తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో 16వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొందిన మొహమ్మద్ నూర్జహాన్ ఆబిద్ గుంటూరు నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా షేక్ నూరి ఫాతిమాను కలిసి తన విజయానికి సంబంధించిన సంతోషాన్ని పంచుకున్నారు. పార్టీ నగర, నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 16వ డివిజన్‌లో కార్పొరేటర్‌గా విజయం సాధించిన మొహమ్మద్ నూర్జహాన్ ఆబిద్‌కు పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.



మహిళా హోంగార్డు కుటుంబానికి రూ.2.11 లక్షల ఆర్థిక సహాయం

తోటి హోంగార్డుల ఒకరోజు వేతనం విరాళం.. చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు, రాజధాని వాయిస్ : పోలీసు శాఖలో పరస్పర సహకారం, ఆప్యాయత, ఐక్యతకు నిదర్శనంగా మహిళా హోం గార్డు నాగాటి కరుణకుమారి కుటుంబానికి తోటి హోంగార్డులు ఆర్థిక సహాయం అందించారు. గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులందరూ స్వచ్ఛందంగా తమ ఒకరోజు వేతనాన్ని విరాళంగా అందించగా, సమకూరిన రూ.2,11,680 నగదును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ద్వారా కరుణ కుమారి కుటుంబానికి అందజేశారు.గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మహిళా హోంగార్డు నంబర్ 81 నాగాటి కరుణకుమారికి రూ.2,11,680 విలువైన చెక్కును జిల్లా ఎస్పీ అందించారు. తోటి సిబ్బంది చూపిన మానవత్వం, సహృదయతను ఈ సందర్భంగా ఆయన అభినం దించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడు తూ పోలీసు సిబ్బంది, హోంగార్డులు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం అంకితభావంతో విధులు నిర్వహి స్తున్నారని తెలిపారు. నాగాటి కరుణకుమారి 31 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో సేవలందించడం అభినందనీయమన్నారు. సుదీర్ఘకాలం సేవలు అందించి ఆరోగ్యంగా విధుల నుంచి విరమణ పొందిన ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి మిగిలిన జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఒక కుటుంబ సభ్యులేనని, ఒకరికి కష్టం వచ్చినప్పుడు మరొకరు అండగా నిలవడం పోలీసు శాఖలోని ఐక్యతకు నిదర్శనమని ఎస్పీ పేర్కొన్నారు. హోంగార్డు కుటుంబానికి పోలీసు శాఖ తరఫున అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని భరోసా ఇచ్చారు.గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులందరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ ఒకరోజు వేతనాన్ని విరాళంగా అందించడం ప్రశంసనీయమన్నారు. తోటి సిబ్బంది పట్ల చూపిన ఆప్యాయత, బాధ్యతాభావం పోలీసు శాఖలోని ఐక్యతను చాటుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ ఆర్ఐ సురేష్ బాబు, పోలీసు అధికారులు, హోంగార్డ్స్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, రికార్డులు, ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

నరసరావుపేట, రాజధాని వాయిస్ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ కృతికా శుక్లా ఐఏఎస్ సోమవారం (నవంబర్ 16) నరసరావుపేట మున్సిపాలిటీలో పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని వివిధ వార్డులకు కేటాయించిన నామినేషన్ కౌంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న నామినేషన్ రిజిస్టర్లు, అభ్యర్థులు సమర్పించిన దరఖాస్తులు, వాటికి జత చేసిన ధ్రువీకరణ పత్రాలు, ఇతర సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినే షన్ల స్వీకరణకు కల్పించిన సదుపాయాలు, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణ తీరును కూడా సమీక్షించారు.అనంతరం రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడారు. నామినేషన్ పత్రాల స్వీకరణ, వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాల పరిశీలన, ఎన్నికల నిబంధనల ప్రకారం అనుసరిస్తున్న విధానాల పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు కౌంట ర్లలో జరుగుతున్న పత్రాల పరిశీలన ప్రక్రియను స్వయంగా పరిశీలించి, అధికారులు పాటిస్తున్న విధానాలపై స్పష్టత కోరారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను కచ్చితం గా పాటించాలని, అభ్యర్థులు సమర్పించే పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసర మైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, నామినేషన్ల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ

- ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి -- అధికారులకు ఆదేశాలు

విజయవాడ, రాజధాని వాయిస్ : గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ గొల్ల పూడి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి, అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ జరుగుతున్న తీరును సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు, రికార్డుల నిర్వహ ణ, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేయాలని, అభ్యర్థుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.తొలి విడతలో జిల్లాలోని 73 గ్రామ పంచాయతీలు, 856 వార్డులకు సంబంధించి మొత్తం 1,001 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నామినేషన్ల దాఖలుకు నవంబర్ 17 చివరి తేదీగా నిర్ణయించారు. నవంబర్ 26న పోలింగ్ నిర్వహించడంతో పాటు అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని స్థాయిల్లో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను విజయవ తంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.



శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా బిల్వార్చన ప్రత్యేక పూజలు

వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి బిల్వదళాల సమర్పణ.. ప్రదోష వేళ సహస్ర లింగార్చన, దీపాలంకరణ

విజయవాడ, రాజధాని వాయిస్ నవంబర్ 16 : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో బిల్వార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కార్తీక మాస పవిత్రతను ప్రతిబింబించేలా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ స్థానాచార్యులు శ్రీ వి. శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీ శంకర శాండిల్య ఆధ్వర్యంలో బిల్వార్చన పూజా క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి (ఈవో) వీకే శీనా నాయక్ మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ బిల్వదళా లను ఊరేగింపుగా తీసుకువెళ్లి శ్రీ మల్లేశ్వరస్వామివారికి సమర్పిం చారు. అనంతరం ప్రదోష కాలంలో శ్రీ మల్లేశ్వరస్వామివారి ఆలయంలో పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆకాశదీపం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ, ఊయల సేవ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిం చారు. వేదమంత్రాల నడుమ జరిగిన ప్రత్యేక పూజలు, దీపాలం కరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంది. కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.



శ్రీ కనకదుర్గమ్మకు భక్తుల స్వర్ణాభరణాల సమర్పణ


విజయవాడ, రాజధాని వాయిస్ : ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారికి కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు స్వర్ణాభరణాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అమ్మవారి మూలవిరాట్ అలంకరణ నిమిత్తం రెండు భక్త కుటుంబాలు మొత్తం 359.800 గ్రాముల బంగారు ఆభరణాలను దేవస్థానానికి కానుకగా అందజేశారు.విజయవాడ వన్‌టౌన్‌కు చెందిన భక్తులు శ్రీమతి సీహెచ్.ఎల్.జీ. ప్రసూనాంబ, శ్రీ సీహెచ్.జీ.ఎస్.వి. ప్రసాద్ తమ కుటుంబ సభ్యులతో కలిసి దేవస్థాన కార్యాలయానికి విచ్చేసి అమ్మవారికి స్వర్ణ కానుకలను సమర్పించారు. ఇందులో 192.500 గ్రాముల బంగారు కాసుల పేరు, 104.300 గ్రాముల బంగారు సూత్రాలు, గొలుసులు ఉన్నాయి. వీటి మొత్తం బరువు 296.800 గ్రాములు.దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి (ఈవో) శీనా నాయక్ సమక్షంలో ఈ ఆభరణాలను అందజేశారు. అనంతరం ఆలయ స్థానాచార్యులు శ్రీ శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన అధికారులు ఆలయ నిబంధనల ప్రకారం ఆభరణాలను స్వీకరించి దాతలకు రసీదులు అందజేశారు.

ఆర్ సిజెసి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో యవనస్తులకు అవగాహన సదస్సు



కారంపూడి నవంబర్16 రాజధాని వాయిస్ మండల కేంద్రమైన కారంపూడిలో ఇందిరానగర్ కాలనీ నీళ్ళ ట్యాంకి వద్ద ఉన్న ఏసుక్రీస్తు పునరుద్ధరణ సంఘం చర్చిలో ఆర్ సి జేసి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సోమవారం యవనస్తులకు అవగాహన సదస్సు జరిగింది గుంటూరుకు చెందిన సిస్టర్ సరళ శాంసన్ యవన స్తులకు కాలానికి అనుగుణంగా రానున్న రోజుల్లో సమాజంలో మార్పు కోసం కృషి చేయాలి అన్నారు చర్చిలో ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సుచరిత, ఎస్తేర్, శ్రావణి, సరళ శాంసన్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్‌లో న్యూటన్స్ విద్యార్థికి స్వర్ణం



మాచర్ల రూరల్. నవంబర్ 16 రాజధాని వాయిస్: గుడివాడలో ఈ నెల 14న నిర్వహించిన జేఎన్‌టీయూ అంతర్ కళాశాల వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మాచర్ల న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థి రాచమంటి రాకేష్ రణధీర్ యాదవ్ బంగారు పతకం సాధించాడు. పోటీల్లో భాగంగా క్లీన్ అండ్ జర్క్ విభాగంలో 110 కేజీలు, స్నాచ్ విభాగంలో 90 కేజీల బరువును ఎత్తి విజేతగా నిలిచాడు. బీటెక్ సీఎస్ఈ మొదటి సంవత్సరం చదువుతున్న రణధీర్ యాదవ్ తన క్రీడా ప్రతిభతో కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చాడు.విద్యార్థి సాధించిన విజయంపై కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాస రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎస్. నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ బి. నరసింహారావు, ఎ.ఓ షేక్ ఖాసీం, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. రణధీర్ విజయం కళాశాలకు గర్వకారణమని పేర్కొంటూ, పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

రామోజీరావు ఆశయాలు స్ఫూర్తిదాయకం

నివాళులర్పించిన ఎమ్మెల్యే జూలకంటి



వెల్దుర్తి.నవంబర్ 16 రాజధాని వాయిస్ :తెలుగు జర్నలిజానికి సరికొత్త దిశానిర్దేశం చేసిన మహోన్నతమైన వ్యక్తి, పద్మభూషణ్ పురస్కార గ్రహీత చెరుకూరి రామోజీరావు ఆశయాలు స్ఫూర్తిదాయకమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రామోజీరావు జయంతి సందర్భంగా చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమాజ హితానికి ఆయన అందించిన సేవలు గుర్తు చేసుకున్నారు. పత్రిక ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించి, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా రామోజీ నిలిచారని చెప్పుకొచ్చారు. తెలుగు మీడియా సంస్థను జాతీయ స్థాయిలో మంచి స్థానంలో నిలబెట్టిన దార్శనికుడు రామోజీ అని, ఆయన స్ఫూర్తివంతమైన జీవితాన్ని నేటి జర్నలిస్ట్ లు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రూపేష్ గుప్తా నామినేషన్



నరసరావుపేట. నవంబర్ 16 రాజధాని వాయిస్: మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కూటమి నరసరావుపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నాగసరపు రూపేష్ గుప్తా, వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా తనయుడైన రూపేష్ గుప్తా నామినేషన్ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలు,నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఇన్‌చార్జ్ జాన్ సైదా,నల్లపాటి రాము, జనసేన పార్టీ నాయకులు జిలాని, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పుర, పంచాయతీ ఎన్నికలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

- పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్ సాయికాంత్ వర్మ ఆదేశాలు



గుంటూరు, రాజధాని వాయిస్ నవంబర్ 16 : పురపాలక, గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు.మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థ, పొన్నూరు పురపాలక ఎన్నికల సిబ్బంది కోసం ఈ నెల 21, 22 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ రెండో దశ ఎన్నికల సిబ్బందికి ఈ నెల 25, 26 తేదీల్లో, మూడో దశ సిబ్బందికి 28, 29 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరోక్ష ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు వీడియోగ్రఫీ, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థ (ఎంటీఎంసీ), పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో మొత్తం 606 మంది ఎన్నికల సిబ్బందికి శిక్షణ అందించామని, 740 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి, ఆర్డీవోలు కె. శ్రీనివాసరావు, కె. శ్రీరమణి, జడ్పీ సీఈవో వి. జ్యోతిబసు, డీపీఓ బి.వి. నాగసాయి కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సెన్సస్--2027 ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు ఫీల్డ్ ట్రైనర్లకు సమగ్ర శిక్షణ

జనాభా గణనలో ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర కీలకం -- జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ



గుంటూరు, రాజధాని వాయిస్ : దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనాభా గణన--2027ను అత్యంత ఖచ్చితత్వంతో, సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఫీల్డ్ ట్రైనర్లు పూర్తి అవగాహనతో శిక్షణ పొందాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సూచించారు. జనాభా గణనలో సేకరించే సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు ఎంతో కీలకమని, ఈ నేపథ్యంలో ప్రతి అంశాన్ని కచ్చితత్వంతో నమోదు చేసేలా సిబ్బంది సిద్ధం కావాలని ఆయన పేర్కొన్నారు.గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన సెన్సస్--2027 ఫీల్డ్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఫీల్డ్ ట్రైనర్లతో మాట్లాడి, శిక్షణలో అందిస్తున్న అంశాలు, జనాభా గణన విధానాలు, మార్గదర్శకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణనను విజయవంతంగా నిర్వహించడంలో ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. శిక్షణలో వివరించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని, గణన ప్రక్రియలో అనుసరించాల్సిన నిబంధనలు, మార్గదర్శకాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని, తద్వారా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బందికి సరైన మార్గనిర్దేశం చేయగలుగుతారని తెలిపారు.జనాభా గణన సమయంలో సమాచారం సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వివరాన్ని నిర్దేశించిన విధానంలో నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ ట్రైనర్లు శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో పనిచేసే గణన సిబ్బందికి సమర్థవంతంగా అందించాలని పేర్కొన్నారు. జనాభా గణన ప్రక్రియలో సమన్వయం, బాధ్యతాయుతమైన విధుల నిర్వహణ, ఖచ్చితమైన సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ శిక్షణ అధికారి ప్రసన్న కుమార్, జిల్లా సెన్సస్ కోఆర్డినేటర్లు ఆదిలక్ష్మి, రమణలు ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించారు. జనాభా గణన నిర్వహణ విధానాలు, అనుసరించాల్సిన మార్గదర్శకాలు, సమాచార సేకరణ ప్రక్రియ, విధుల నిర్వహణలో పాటించాల్సిన అంశాలను వివరించారు. శిక్షణలో భాగంగా గణన ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొన్నారు.

మహిళల క్యాన్సర్లపై అవగాహన అవసరం

ముందస్తు స్క్రీనింగ్‌తో క్యాన్సర్‌ను గుర్తించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి -- జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ



గుంటూరు, రాజధాని వాయిస్ : మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముందస్తు వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన చికిత్స పొందవచ్చని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని సూచించారు.గుంటూరులోని ఏపీఎన్‌జీఓ హోంలో నిర్వహించిన సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి, వైద్య సిబ్బందితో పరీక్షల విధానం, అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ మహిళల్లో కనిపించే క్యాన్సర్ వ్యాధులపై కుటుంబ సభ్యుల తో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించే వరకు వేచి చూడకుండా ముందస్తుగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సకాలంలో వ్యాధిని గుర్తించడం ద్వారా తగిన చికిత్స అందించి ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా అనేక వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం, ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ చూపడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సిన్ అందిస్తోందని తెలిపారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని సూచించారు. మహిళలు, బాలికలకు క్యాన్సర్ నివారణ, ముందస్తు పరీక్షలు, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.మహిళలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇటువంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంతో పాటు వ్యాధులపై అవగాహన పెంపొందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

షేక్ నూరి ఫాతిమాను మర్యాదపూర్వకంగా కలిసిన 16వ డివిజన్ కార్పొరేటర్

మొహమ్మద్ నూర్జహాన్ ఆబిద్‌కు అభినందనలు తెలిపిన పార్టీ నేతలు



గుంటూరు, రాజధాని వాయిస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు నగర, తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో 16వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొందిన మొహమ్మద్ నూర్జహాన్ ఆబిద్ గుంటూరు నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా షేక్ నూరి ఫాతిమాను కలిసి తన విజయానికి సంబంధించిన సంతోషాన్ని పంచుకున్నారు. పార్టీ నగర, నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు అనేది మన భవిష్యత్‌కు సంబంధించిన పునాది



పిడుగురాళ్ల/రాజుపాలెం. నవంబర్ 16రాజధాని వాయిస్ : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, రాజుపాలెం మండలం కొండమోడు కెఎన్ఆర్ విద్యాసంస్థలు పిఎస్ఆర్ డిగ్రీ కాలేజీ నందు విద్యార్థులకు ఓటు ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క విలువ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి ఎస్ ఆర్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం వెంకటరమణ మాట్లాడుతూ, నాగార్జున యూనివర్సిటీ విద్యతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశంతో సిఎస్ఆర్ ప్రోగ్రాం ద్వారా వృత్తి శిక్షణా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు.యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ ఫ్యాకల్టీ కెవిఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క విలువ మన హక్కు, మన బాధ్యత.ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల ద్వారా నడిచే పరిపాలన. అలాంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన ఆయుధం ఓటు హక్కు.ఒక ఓటు చిన్నదిగా కనిపించవచ్చు. కానీ ఆ ఒక్క ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిని కలిగి ఉంటుంది.ఓటు అనేది కేవలం వేలికి వేసే సిరా గుర్తు కాదు, మన భవిష్యత్తుకు వేసే పునాది అన్నారు.కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు బాడిస మస్తాన్ రావు మాట్లాడుతూ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారి సి ఎస్ ఆర్ ప్రోగ్రాంలో కళాశాలలో ఏర్పాటు చేయడం వల్ల మనకు ఎంతో సంతోషదాయక మన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాధినేని నరసింహారావు, తెలకపల్లి గోపికృష్ణ డి.సురేష్, శ్రీనివాసరావు, కె. ప్రసన్న, బి. ఇందు, ఆలూరి ప్రసన్నకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాల పరిశీలన -- ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి



రొంపిచర్ల. నవంబర్ 16 రాజధాని వాయిస్ : పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలోని కర్లకుంటలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని అదనపు ఎస్పీ (అడ్మిన్) రోహిత్ కుమార్ చౌదరి పరిశీలించి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల వద్ద డ్రోన్లు, సీసీ కెమెరాలు మరియు పోలీసుల బాడీ వార్న్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో కట్టుదిట్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేసి అనధికార వ్యక్తులను అనుమతించరాదన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు మొబైల్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

కొప్పుల రామ్మూర్తిని పరామర్శించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల రూరల్.నవంబర్ 16రాజధాని వాయిస్ : తాళ్లపల్లి గ్రామానికి చెందిన కొప్పుల రామ్మూర్తి అనారోగ్యంతో బాధపడు తూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడమే తమ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన నిరూపించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తిని ఆప్యా యంగా పలకరించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల ను అడిగి వివరంగా తెలుసుకున్నారు. రామ్మూర్తి త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించిన ఆయన, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శ

మాచర్ల రూరల్.నవంబర్ 16 రాజధాని వాయిస్ : తాళ్ల పల్లి గ్రామానికి చెందిన ఓర్చి శీను ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శీను ఆకస్మిక మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఆయన, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుఃఖ సమయంలో వారికి అండగా నిలుస్తూ వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందజేసి, కుటుంబానికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్సీపీ నాయకులుపాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com